యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

విశాలాంధ్ర - విశాఖ: భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకమని ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సి.ఎస్.క్షేత్రపాల్, జిల్లా అధ్యక్షులు కెంగువ అచ్యుతరావు అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో అల్లిపురం సీపీఐ కార్యాలయంలో విప్లవవీరుడు భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28 న జన్మించిన భగత్ సింగ్ స్వాతంత్రం ఉద్యమంలో రాజీ లేని పోరాటం చేశారని కొనియాడారు. అతి చిన్న వయస్సులోని ఉరి కొయ్యలను ముద్దాడారని, ఆయన మహోన్నతమైన విప్లవకారుడని కొనియాడారు. భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కె. సందీప్, పవన్, లక్ష్మణ్, మహిళ సమాఖ్య రాష్ట్ర నాయకురాలు అత్తిలి విమల కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భరతమాత ముద్దుబిడ్డ, దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, యువతకు స్ఫూర్తి ప్రదాత సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి ఉత్సవాన్ని గురువారం హెచ్‌బి కాలనీ లాస్ట్ బస్ స్టాప్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మధు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు స్పందించి దేశ అత్యున్నత పురస్కారమైనటువంటి భారతరత్నను వెంటనే భగత్ సింగ్ కి ప్రకటించాలని పార్లమెంట్లో బనేగా చట్టాన్ని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకువచ్చి ఈ దేశంలో ఉన్నటువంటి యువతకి ఉపాధి అవకాశాలకు భరోసా కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు పడాల గోవింద్, ఏఐవైఎఫ్ 16వ అధ్యక్షుడు ఆర్.అశోక్ కుమార్, తూర్పు నియోజకవర్గ కార్యదర్శి కెల్లా రమణ, నాయకులు లంకా గోవింద్, ఈగల రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్, జాషువా జయంతి వేడుకలు అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) సామాజిక హక్కుల వేదిక ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వియ్యపు రాజు, కన్నబాబు, సామాజిక హక్కుల వేదిక గౌరవ అధ్యక్షులు రాజాన దొరబాబు మాట్లాడుతూ ఈ దేశాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రాణార్పణ గావించిన అమరవీరుడు షహిద్ భగత్ సింగ్ అన్నారు. భారతదేశంలో ఎలాంటి విధానాలు అవలంబిస్తే ప్రజలకు మేలు కలుగుతుందనే విషయంలో సమగ్ర దృక్పథం కలిగిన కొద్ది మంది స్వతంత్రయ ఉద్యమకారుల్లో భగత్ సింగ్ ఒకరని అన్నారు.

మహాకవి జాషువా విశిష్టమైన బావ వ్యక్తీకరణ జాషువా సొంతం అని అన్నారు. కుల మత అంటరానితనాన్ని తన కవిత్వం ద్వారా తెలియజేసిన మహాకవి జాషువా అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి సత్యారావు, పొడుగు రాజేష్ ,నరాల శెట్టి సత్యనారాయణ, విత్తనాల పోతురాజు, వియ్యపు రమణ, జి.వి.రావు, ఆర్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగని ఆక్రమణలు.. అడ్డగోలుగా నిర్మాణాలు

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలోని ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు ఆగడం లేదు. అధికారులు చోద్యం చూస్తుండటంతో విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల వరమవుతున్నాయి. కొందరు అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో ఆక్రమణలు, అడ్డగోలుగా ప్లాట్ల దందా నడుస్తున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. సర్కార్ భూములను ఆక్రమించి ఏకంగా భవనాలనే నిర్మిస్తున్నా అడ్డుకునేవారే కరువయ్యారు. ఈ తతంగం అంతా బాండ్ పేపర్ల మీదే జరుగుతుండటంతో చాలా వరకు బయటకు పొక్కడం లేదు. ఆక్రమణ స్థలాల్లో చేపట్టిన నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం, ఇంటి నెంబర్లు రావడం..ఈ పంచాయతీలో నిత్య కృత్యమవుతోంది. ఇక్కడ స్థానిక నాయకులు గెడ్డలు, వాగులు, బంజరు వంటి ప్రభుత్వ భూములను ఆక్రమించి రెండు వందల నుంచి మూడు వందల చ.గజాల చొప్పున ఇళ్ళ స్థలాలకు అనుకూలంగా ప్లాట్లను వేస్తున్నారు. ఆ ప్లాట్లను ఒక్కో చ.గజాన్ని ఆరు నుంచి ఎనిమిది వేల వరకూ అమ్మేస్తున్నారు. ఇలా ఒకటీ రెండు కాదు. ఏకంగా పంచాయతీలోని గండివానిపాలెం, నక్కవానిపాలెం, వచ్చిగొరు వానిపాలెం, పెదముషిడివాడ, మార్కండేయనగర్ కాలనీ, సబ్ స్టేషన్, జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక ప్రాంతాల్లోని ఎకరాలకు ఎకరాల్లో ఇలాంటి అక్రమాలే చోటు చేసుకున్నాయి. రెవెన్యూ అధికారులకు భారీ మొత్తంలోనే అమ్యామ్యాలు ముట్టడంతో ఆక్రమణలకు అడ్డు చెప్పడం లేదన్న ఆరోపణలూ ఉన్నాయి. దీంతో ఈ రెవెన్యూలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నార్కోటిక్ డ్రగ్స్ పరీక్ష ద్వారా వేగవంతంగా ఫలితాలు

రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.నారాయణ స్వామి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: నిబంధనలకు అనుగుణంగా కల్తీ మద్యం, నాటు సారా, గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్ మెదలగు వాటిపై అదునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహించడం వల్ల రిజల్ట్‌లో నాణ్యత పెరగడమేకాకుండా వేగవంతంగా పరీక్షలు నిర్వహించవచ్చని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.నారాయణ స్వామి అన్నారు. గురు వారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2.5 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన రీజనల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ లేబరేటరీను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తితిదే మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిలతో కలిసి ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక ఎక్సైజ్ లేబరేటరీ కలిగి ఉన్న రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయరు గొలగాని హరి వెంకట కుమారి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆంధ్రవిశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ పి.వి.జి.వి ప్రసాద్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో విలువైనది

విశాలాంధ్ర - అరకులోయ: విద్యార్థి దశ భవిష్యత్తు ఎంతో విలువైనదని, భవిష్యత్తుపై దృష్టిసారిస్తూ బాధ్యతగా విద్యనభ్యసించవలసిన ఆవశ్యకత ఉందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఏజెన్సీ మహిళ అధ్యక్షురాలు కే కృష్ణకుమారి గిరి విద్యార్థినిలకు సూచించారు. మండలంలోని కొత్తబల్లుగుడ ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు భవిష్యత్తు ప్రణాళిక, మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, విద్యార్థులకు సెల్ఫోన్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. విద్యార్థి దశ నుండే భవిష్యత్తుపై క్రమశిక్షణగా మెలగాలన్నారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ, జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మ తదితరులు దర్శించుకున్నారు. వీరికి కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి, ఏఈఓ సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు సునిల్ పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం పలికారు. పిదప ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భవ్యశ్రీ మృతికి కారకులను శిక్షించాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: ఇంటర్ విద్యార్థిని భవ్యశ్రీ మృతికి కారకులైన వారికి కఠిన శిక్ష వేయాలని అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టి.ఎన్.ఎస్.ఎఫ్) ప్రధాన కార్యదర్శి వనుగు త్రినాధ్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం తాణా వేణుగోపాల పురం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని భవ్యశ్రీ మృతి చెంది వారం రోజులు అవుతున్నా కారకులను శిక్షించలేదన్నారు. తప్పు చేసిన ముగ్గురు యువకులకు కఠిన శిక్ష వేసి భవ్యశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ, పాడేరు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి సోమ్మెలి రామరాజు, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు శ్రీ ప్రకాష్ విద్యార్థులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: సెప్టెంబర్ 27వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియంలో జరిగిన అండర్ - 19 బాలుర, బాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బాలికల జట్టుకు ఐదుగురు, బాలుర జట్టుకు పదిమంది ఎంపికయ్యారు. వీరు కర్నూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ వి. వి. ఎస్. ఎస్. భానుమూర్తి తెలిపారు.

విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సి. హెచ్ వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సి. హెచ్. విజయ్ ప్రకాష్, కోచ్ లు సురేష్, బాలరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గబాబు తదితరులు అభినందనలు తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచే చర్యలను తిప్పికొట్టండి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం: కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను బలహీనపరిచే కుట్రలను తిప్పి కొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహ రావు పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో ఉక్కు రక్షణకై ఉత్తరాంధ్ర బైక్ యాత్ర స్టీల్ ప్లాంట్ కొవ్వొత్తుల జంక్షన్ వద్దకు చేరిన సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ కాపాడుకోవడం ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోగలమని ఆయన అన్నారు. 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక వర్గాన్ని ప్రక్కదోవ పట్టించే విధంగా ప్లాంట్‌లోని కీలక విభాగంమైన బ్లాస్ట్ ఫర్నేస్-3, ఆక్సిజన్ ప్లాంట్లను ప్రైవేటు వారికి కట్టబెట్టే పనిని ప్రారంభించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శి జగ్గు నాయుడు, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, నాయకులు కె ఎం శ్రీనివాస్, బి.జగన్, ఎన్.రామారావు, జ్యోతేశ్వరరావు, స్టీల్‌ప్లాంట్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, స్టీల్ డివిజన్ సిపిఎం కార్యదర్శి పి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో ఇక్కట్లు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ సిబ్బంది ముందస్తు సమాచారం లేకుండా గత రెండు మూడు రోజుల నుంచి విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడంతో మండల కేంద్రంలోని మీ-సేవ ఇంటర్నెట్ కేంద్రాలు, కస్టమర్ సర్వీస్ సెంటర్‌లు వెలవెలబోయాయి. అలాగే మారుమూల గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన ప్రజలు అవస్థలు పడ్డారు. గత రెండు రోజుల నుండి విద్యుత్ శాఖ అధికారులు తెలియపరచకుండా రెండు మూడు రోజులుగా మండలంలో అప్రటిత విద్యుత్ కోతలను విధిస్తుండగా మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిస్థాయిలో పెదబయలు, ముంచంగి పుట్టు మండలాల్లో విద్యుత్ శాఖ అధికారి లేకపోవడంతో పాడేరు నుండి ఇన్చార్జిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను నియమించడంతో ఇలాంటి సమస్య తలెత్తుతుందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ముందస్తు సమాచారం అందించి విద్యుత్ సరఫరా నిలుపుదల చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పశుసంవర్ధక శాఖలో అవకతవకలు అరికట్టాలి

విశాలాంధ్ర - అనంతగిరి: పశుసంవర్ధక శాఖలో రాష్ట్ర ప్రభుత్వం సరైన పద్ధతిలో అవకతవకలకు పాల్పడకుండా చూడాలని అలాగే పశుసంవర్ధక శాఖకు కేటాయిస్తున్న పథకాలను పేద బడుగు బలహీన ప్రజలకు అదేవిధంగా కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర పశువైద్య సంఘం సయుక్త కార్యదర్శి సాగరి గణేశ్వరరావు రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డి వి జి.శంకర్రావును గురువారం విజయనగరంలో కలిసి విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందడం లేదని వినతిలో తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎస్.రాయవరం విద్యార్థులు

విశాలాంధ్ర - యస్.రాయ వరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళ్తే ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో విశాఖపట్నంలోని పుట్ బాల్ అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు, ఒక విద్యార్థిని ఎంపికయ్యారు. కె. శిరీష, టి ఎన్ వి దుర్గా, వి. వైష్ణవి జి. వాహిని, కె.నందకిశోర్‌లు ఎంపికైనట్లు పిఈటి కె.శ్రీను తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎమ్.ఎస్.స్వామినాధన్ మృతికి గీతం సంతాపం

విశాలాంధ్ర - మధురవాడ: ప్రఖ్యాత శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎమ్.ఎస్.స్వామినాధన్ మృతి పట్ల గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో పాటు పరిశోధనల ద్వారా ఆహార ఉత్పత్తుల వృద్ధి సాధించడం సాధ్యమని ఎమ్.ఎస్.స్వామినాధన్ చాటిచెప్పారని అన్నారు. ఎమ్.ఎస్.స్వామినాధన్ మృతి తీరని లోటని ఆయన కుటుంబ సభ్యులకు గీతం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఇళ్ల పట్టాలు సరే...నిర్మాణాలు ఎక్కడ..?

రాష్ట్ర ఆదివాసి చైర్‌పర్సన్ శాంతకుమారి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం గిరిజనులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేయడంలో పూర్తిగా విఫలమై ఆదివాసులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదివాసి చైర్ పర్సన్ పాచిపెంట శాంతకుమారి విమర్శించారు. గురువారం దుంబ్రిగుడ మండలం గుంటగన్నెల పంచాయతీ పిత్తగుడ, లక్క గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేర్లు మీద ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టి ఇవ్వకుండా మోసం చేస్తుందని అన్నారు. గ్రామంలో మంచినీరు సౌకర్యం కూడా లేద న్నారు. కావున అల్లూరి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ గ్రామానికి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం వైసీపీ యువ నాయకుడు బురిడీ లైకొన్‌తో కలిసి 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ పి.చిన్న స్వామి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తడబారికి భీమరావు, ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిలో జగన్నాథం, ప్రధాన కార్యదర్శి తాంగుల పరశురాం, మహిళ నాయకురాలు కొర్రా మితుల పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం కణమాం పంచాయతీలో గల గోరింటా గ్రామంలో 20 కోట్ల ఐదు లక్షల రూపాయలతో ఎక్సైజ్ శాఖ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొని 20 కోట్ల ఐదు లక్షల రూపాయలతో నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి దిశగా భీమిలి నియోజకవర్గానికి పెద్దపీట వేస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రీజినల్ ఆఫీస్ ఎక్సైజ్ భవనానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించామని దీనికి వ్యయం సుమారుగా 20 కోట్ల ఐదు లక్షల రూపాయల వరకు అవుతుందని అన్నారు. అలాగే కణమాంలో 130 ఎకరముల భూమిని సేకరించి రానున్న కాలంలో పారిశ్రామిక ఓడ ఏర్పరిచి 70 శాతం మందికి స్థానికులకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అలాగే త్వరలో ఇక్కడ ఇండస్ట్రియల్ పార్క్ కూడా వస్తుందని అన్నారు. అలాగే ఏపీఐఐసీకి ఇచ్చిన రైతుల భూములకు రావలసిన వ్యయాన్ని 20 రోజుల్లో చెల్లిస్తామని రైతులకు భరోసా కల్పించారు. అలాగే త్వరలో ఇక్కడ 100 కోట్లు పైగా పెట్టుబడి పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, ఎక్సైజ్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, పినిశెట్టి సింహాచలం నాయుడు, రాము, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద గృహ లబ్ధిదారులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - వి.మాడుగుల: జగనన్న గృహకల్ప కార్యక్రమంలో భాగంగా మాడుగుల జగ్గనచావిడి వద్ద గల గోడగల వీధిలో ఇళ్లు నిర్మించుకుంటున్న 18 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గురువారం ఆర్థిక అందజేశారు. ఉపముఖ్యమంత్రితో పాటు మాడుగులలో గల పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు సహకారంతో ఈ ఆర్థిక సాయంతో పాటు చీరలు కూడా పంపిణీ చేశారు. అనంతరం తారక రామా రిజర్వాయర్ సంబంధించి గేటు మరమ్మతులకు గురికావడంతో 12 లక్షల 50 వేల రూపాయలను వెంటనే మంజూరు చేసి గేటు మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో చింతా కాళేశ్వరి అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెదబాబు, ఓఎస్‌డీ పోలినాయుడు, ఎంపీడీఓ మీనాకుమారి, వైస్ ఎంపీపీలు తాళపురెడ్డి వెంకట రాజారాం, కొత్తపల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఎంపిటిసిలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సనాపతి కొండలరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పెరుమాళ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

ఏయూలో వైద్య రంగానికి అనుబంధ పరిశోధనలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వైద్యరంగానికి అనుబంధంగా పరిశోదనలు జరపడానికి అణు వైద్యం తదితర సబ్జెక్టులను ప్రవేశపెడతామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి ప్రకటించారు. రీసెంట్ ట్రెండ్స్ అనే అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోపీ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్ అంశంపై ఏయూ న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ (నారీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరిట్-2023 జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ న్యూక్లియర్ ఫిజిక్స్, ఫార్మసీ, హ్యూమన్ జెనెటిక్స్, బయోకెమిస్ట్రీ, జువాలజీ, రసాయనిక, బోటనీ విభాగాలు న్యూక్లియర్ మెడిసిన్ ద్వార తమ పరిశోధనాలు జరుపుతాయని, వైద్య రంగానికి ఉపయోగపడతాయన్నారు. వైద్య రంగానికి సపోర్టుగా కోర్సులు ప్రవేశపెడతామని అన్నారు. గత నాలుగేళ్లుగా ఏయూలో జరుగుతున్న ప్రగతిని ఆయన వివరించారు. రేడి యేషన్ టెక్నాలజీ ద్వారా అద్భుతమైన సాంకేతిక ప్రగతి సాకారం అవుతుం దన్నారు. ఈ దిశగా యువత పరిశోధకులు ఆవిష్క రణలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ - 2020లో భాగంగా అన్ని అంశాల్లోను విద్యా వ్యవస్థలను భాగస్వామ్యం చేయడం జరుగుతు ందన్నారు. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ రేడియేషన్ టెక్నాలజీలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో బ్రిట్ చీఫ్ ఎగ్జిక్యుటివ్ ప్రదీప్ ముఖర్జీ, నారీ ప్రధాన కార్యదర్శి వీటీ రాండీ, సదస్సు చైర్మన్ ఆచార్య ఏ.దుర్గాప్రసాదరావు, న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య పి.వి.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: అసమానతలు , దోపిడి పీడన లేని వ్యవస్థ కోసం పోరు సాగించాలని ఏ.ఐ.వై.ఎఫ్ పిలుపునిచ్చింది. భగత్ సింగ్ 116 వ జయంతి వేడుకలు పెద గంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో గురువారం జరిగాయి. తొలుత భగత్ సింగ్ చిత్ర పటానికి ఏ.ఐ.వై.ఎఫ్, సీపీఐ నేతలు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. అచ్యుత రావు, సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, నాయకులు జి. ఆనంద్, పి.దుర్గారావు, అప్పారీ విష్ణుమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

కోలాట బృందానికి చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని జమాధులపాలెం గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి సోమవారం గ్రామం సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో జమాదులపాలెం గ్రామంలో కోలాట బృందమునకు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణామూర్తి చేతుల మీదగా చీరలు పంపిణీ చేశారు.

ప్రస్తుత కాలంలో మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మహిళలు, పిల్లలు కోలాటం నేర్చుకోవటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షులు కలగా సోమేశ్వరరావు, అచ్చర్ల టీడీపీ అధ్యక్షులు నైనం శెట్టి రమణారావు, చింతలపాలెం మాజీ సర్పంచ్ కర్రీ దుర్గి నాయుడు, మండల టీడీపీ అధికార ప్రతినిధి, గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు, డీసీబీ డైరెక్టర్ ఆంధ్ర ప్రసాద్, ఇల్లపు నూకరాజు, జమాదులపాలెం టీడీపీ నాయకులు మొల్లి రమణ, కరక రాజు, నారిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా అనంత పద్మనాభస్వామి చతుర్దశి వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభ పుణ్యక్షేత్రంలో స్వయంభుగా వెలసిన కొండపై ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయంలోనూ కొండకు దిగువ ఉన్న కుంతీ మాధవస్వామి ఆలయంలో ఈ చతుర్థి వేడుకలు ఆలయం ఈవో నానాజీ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా 135 మంది అనంత వ్రతాలు జరిపించుకున్నారు. దూరప్రాంతాలైన విజయనగరం, విశాఖపట్నం సమీప గ్రామాలైన మద్ది కృష్ణాపురం, రెడ్డిపల్లి అర్చకులుపాలెం తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. వీఎమ్మార్డీఏ చైర్‌పర్సన్ విజయనిర్మల దంపతులు, ఎంపీపీ రాంబాబు దంపతులు కొండ పైకి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పద్మనాభం ఎంపీడీవో ఎం.విజయకుమార్ దంపతులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. గొల్లపేటలో ఉన్న మసీదు నుండి అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్ గురువు కరీం మాట్లాడుతూ ఈ వేడుకలు ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా అందరూ జరుపుకుంటారని అన్నారు. ఈ ర్యాలీలో ముస్లిం పెద్దలు ఇబ్రహీం, కరీం జిలాని తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్రియాశీల కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - కె.కోటపాడు: మాడుగుల నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జనసేన క్రియాశీల సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని మండల జనసేన నాయకులు కుంచా అంజిబాబు తెలిపారు. కె.కోటపాడు మండలంలోని వారాడ పంచాయతీ సంతపాలెం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శివ, రాము మల్లు నాయుడు, చిన్న, రాజు, అర్జున్‌రావు, అప్పారావు, మహేష్, బంగారు నాయుడు, నాగేంద్ర, శ్రీను, శివాజీ, సతీష్, మూర్తి, అయ్యప్ప పాల్గొన్నారు.

గడప-గడపకూ మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆనందపురం: పేద ప్రజల సమస్యలు పరిష్కారానికి వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా గురువారం మండలంలో ఆనందపురం పంచాయతీ పరిధిలో భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రతి ఇంటి ఇంటికి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానం గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆడప లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, విఆర్ఓ అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి బాబి, భీమిలి ఇంచార్జ్ మహేష్, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, సర్పంచ్ చందక లక్ష్మి, సచివాలయం కన్వీనర్ షిణగం చిన్న రామారావు, చందక అప్పలస్వామి, చందగ సూరిబాబు పాల్గొన్నారు.

రేఖపల్లిలో మహా అన్నదానం

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: మండల కేంద్రంరేఖ పల్లి లోని శ్రీ విఙ్నేశ్వర ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయకుని సన్నిధిలో గురువారం శ్రీ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు.

"ఇండియన్ నేవీ విజన్- 2047" సెమినార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: "ఇండియన్ నేవీ విజన్- 2047" అనే అంశంపై రెండు రోజుల సెమినార్ విశాఖపట్నంలో జరిగింది. తూర్పు నౌకాదళ కమాండ్ ఆధ్వర్యంలో మారిటైమ్ వార్‌ఫేర్ సెంటర్ ద్వారా నిర్వహించబడింది. సెమినార్‌ను వైస్ అడ్మ్ రాజేష్ పెంధార్కర్ ప్రారంభించారు. సెమినార్ సందర్భంగా విద్యారంగానికి చెందిన అనేక మంది ప్రముఖ వక్తలు, రిటైర్డ్ దౌత్యవేత్తలు, శాస్త్రవేత్తలు మరియు సేవలందిస్తున్న/రిటైర్డ్ నేవల్ అధికారులు పత్రాలను అందించారు.

కవి జాషువాకు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: - సాహిత్య రంగానికి ఎనలేని కృషిచేసిన మహనీయుడు గుఱ్ఱం జాషువా అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. గురువారం ఆమె జాషువా జయంతిని పురస్కరించుకొని బీచ్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తక్కువ కులంలో జన్మించినందున ఆనాటి పరిస్థితులలో అనేక అవమానాలను ఎదుర్కొని నిలిచిన వ్యక్తి అని మేయర్ తెలిపారు. ఆయన ఉపాధ్యాయునిగా కవిత ఎన్నో రచనలు చేశారని, కుల వివేక్షణపై అందరికీ అర్థమయ్యే రీతిలో తన సాహిత్యాన్ని ప్రదర్శించి అనేక కవిత్వాలు రాశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ జాషువా కళాపరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలలో సమస్యలు తిష్ట

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని తుష్టివారిగూడెం గ్రామానికి సంబంధించిన ఇళ్ల కాలనీలను గురువారం ఎంపీపీ కారం లక్ష్మి రేకపల్లి సర్పంచ్ పూనెమ్ సరోజిని పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో ఎటపాక మండలం కాపారంలో నిర్మిస్తున్న ఇళ్ళ కాలనీలనువారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెంసత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో ఆర్భాటంగా నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న ఇళ్ల కాలనీలు ఎక్కడా పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో అన్ని సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంకు సత్తిబాబు, జీ లక్ష్మణ రావు, సోడి మల్లయ్య, ఖాదర్ బాబు తదతరులు పాల్గొన్నారు.

జలజీవన్ రక్షిత మంచినీటి పథకం పనులు ప్రారంభం

విశాలాంధ్ర - రావికమతం : జలజీవన్ రక్షిత మంచినీటి పథకం పనులను సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సహకారంతో కవగుంట గ్రామానికి ఇంటింటికి మంచినీటి కొళాయి అందించే దిశగా 41 లక్ష రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే 20వేల లీటర్లు సామర్థ్యం గల వాటర్ ట్యాంక్, అలాగే పైపులైను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామంలో ప్రజలందరికీ సమృద్ధిగా నీటిని అందించే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, వార్డు మెంబర్ ప్రగడ నాగేశ్వర రావు, కర్రి అప్పలనాయుడు, పచ్చి కూరరాము, సారిక రాము, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :ఎన్నో సంవత్సరాలగా పని చేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి కల నిజం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటైన విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్స్ ఫోరం ప్రెస్ క్లబ్ లో గురువారం ఘనంగా ప్రారంభం అయ్యింది . ఉదయం పది గంటల నుంచీ సభ్యత్వ నమోదు ప్రక్రియ జరిగింది.సభ్యత్వ నమోదు దరఖాస్తులు అక్రిడేటెడ్ జర్నలిస్టుల నుంచి స్వీకరించడం జరిగింది. శుక్ర, శనివారాల్లో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు బి. రవి కాంత్, కార్యదర్శి యర్రా శ్రీనివాస్ తెలిపారు. సభ్యత్వ నమోదుకు అక్రిడేషన్ కార్డ్ జిరాక్స్,ఆధార్ కార్డు జెరాక్స్, రెండు లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేలా సభ్యులు సహకరించాలని కోరారు.

బోయ, బెంతులను ఎస్టీ జాబితాలో చేర్చడం సరికాదు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాడాన్ని వైసిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం సరికాదని ఇది ఎంతవరకు సమంజసమని అరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి అన్నారు. మండలంలోని కోర్రాయి పంచాయతీ పరిధిలో గల కొత్తవలసలోని బోయ బెంతులను ఎస్టీ జాబితాలో చేరుస్తున్నట్లు తీర్మానాన్ని చేయడం పట్ల నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న శాంతకుమారి మాట్లాడతూ విద్యా, ఆర్థిక, రాజకీయపరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడం సరికాదన్నారు. వైసిపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందడానికే ఆ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో జగన్నాథం, మహిళా నాయకురాలు కొర్ర మితుల తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - హుకుంపేట: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక గ్రామ సర్పంచ్ వెంకట పూర్ణిమ కోరారు. పంచాయతీలో గల డిచింతల వీధి గ్రామమైన బంధ వీధిలో జ్వరాలతో బాధపడుతున్న జరంఽ దుతులను పరామర్శించారు. గత వారం రోజులుగా జ్వరాలతో బాధపడుతున్నారని గ్రామస్తులు తమదృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గాయత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర వైద్య సేవ లుఅం దించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పూర్ణిమ, కనక, వాలంటరీ ఈశ్వరమ్మ ,ఆసవర్కర్ రాములమ్మ, వైఎస్ఆర్ సి పి నాయకులు అనిల్ , గ్రామస్తులు రామయ్య, త్రినాథ్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ప్రసన్న భారతి, అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో లో ఆర్క్ ప్రసాద్ సమన్వయంతో నవ యుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి కార్యక్రమం సిటిజెన్ కాలనీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గురువారం నిర్వహించారు. అంబేద్కర్ భవన్ అధ్యక్షులు విశ్రాంత అధ్యాపకులు ఎన్.దేముడు అధ్యక్షతన నిర్విహించిన కార్యక్రమంలో ముందుగా జాషువా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు, అతిథులు మాట్లాడుతూ జాషువా అభ్యుదయ సాహిత్యం రచయితగా నేటికీ సమాజం పై ఎంతో చూపుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా ప్రాత రాజశేఖర్, టి.వి.రమణ, గురుజాడ ఫౌండేషన్ కన్వీనర్ నూకాచారి, ఎం.వి.స్వామి, తిరుపతి రావులు వ్యవహరించారు. అతిథులు గా అడ్వకేట్ జాన్ బాబు, ఉపాధ్యాయులు దేముడు, వజ్జుల ప్రకాశ రావు, రెడ్డి గంగరాజు , ఏ.రవిశంకర్, ప్రత్యేక అతిథిగా ఏ.ఆర్.డి./ బైరా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భషీర్ పాల్గొన్నారు. వసతి గృహం వార్డెన్ ఈశ్వర రావును ప్రసన్న భారతి ,అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు, బైరా సంస్థ ఘనంగా సన్మానించారు.

30 నుంచి నోవోటల్‌లో సూత్రా వస్త్ర ప్రదర్శన

విశాలాంధ్ర- విశాఖ సిటీ: నోవాటెల్ హొటల్ లో 30వ తేదీన సూత్రా ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ రెండు రోజులు పాటు అక్టోబర్ 1 తేది వరకు ప్రత్యేకించి దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూత్రా అంటే ఒక ఉత్తమమైన కలయికల వస్త్రాలను అందించే ఒక ప్రముఖ ఎగ్జిబిషన్ ఫ్యాషన్ హౌస్ అని, భారతదేశం లోని వివిధ నగరాలలో ప్రదర్శనలు నిర్వహించటం ద్వారా విభిన్నమైన ఫ్యాషన్ వస్త్రాలను అందిస్తుందన్నారు. సూత్రా ఎగ్జిబిషన్ నందు వేర్వేరు డిజైనర్ ఉత్పత్తులు డ్రెస్సులు, గౌనులు, చీరలు, పాదరక్షలు, వివిధ ఉపకరణాలు ఇంకా అనేకమైనవి ప్రదర్శించబడతాయని చెప్పారు

ఫ్యాక్టరీని ఆధునీకరించి బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర - చోడవరం: సహకార చక్కెర కార్మగారం రక్షణ కోసం, ఫ్యాక్టరీని ఆధునీకరించి రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన 12 కోట్ల రూపాయల బకాయిలు తక్షణమే చెల్లించాలని ఏ.పి. రైతు సంఘం కోరుతున్నది. 3 నెలల క్రితం రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ, జిల్లా కలెక్టర్ లు ఫ్యాక్టరీ ను సందర్శించి రైతులు, కార్మికుల బకాయిలన్నీ వెంటనే విడుదల చేస్తామని, ఫ్యాక్టరీలో ఇథనాల్ అనుబంధ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీలిచ్చారన్నారు. కానీ ఆ హామీలు నీటి మూటగా నేటికీ కార్యరూపం దాల్చలేదని తెలిపారు. వి.మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లో సుమారు 25 వేల రైతు కుటుంబాలు, వేలాది మంది వ్యవసాయ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. మార్చి నెలాఖరు కి సీజన్ ముగిసినా, నేటికీ చెఱకు బకాయిలు పూర్తిగా చెల్లించక కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఫ్యాక్టరీ గత పాలకవర్గం హయాంలో తడిసిన పంచదార అమ్మకాలు, పక్కదారి పట్టిన మొలాసిస్ నిల్వలు, పొంతనలేని ఖర్చులపై ఫ్యాక్టరీని మరింత నష్టాలోకి నెట్టింది. గత పాలకవర్గాల వైఫల్యం వల్ల 5 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ సామర్ధ్యం వుండే ఫ్యాక్టరీ నేడు 2 లక్షల టన్నులకు పడిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ఫ్యాక్టరీని ఆధునీకరించడం, చెరుకు ఉత్పత్తిని పెంచడం, కనీస మద్దతు ధర స్వామినాధన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా రూ.5 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 29న జరిగే మహాజన సభలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఎ.పి.రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఏ.పి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి. అప్పారావు, జిల్లా కోశాధికారి జి.నాయిని బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్వీ.నాయుడు, వీలా వెంకటరమణ, బి.దేముళ్ళు, కె.నరసింహులు, వి.సాంబశివరావు, పలు రైతులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు నిలుపు చేయకపోతే కఠిన చర్యలు

విశాలాంధ్ర - హుకుంపేట:- మండల కేంద్రం తోపాటు, రాళ్లగడ్డ, శతకం పట్టు వద్ద గిరిజన చట్టాలకు విరు ద్ధంగా శాశ్వత అక్రమ గృహ నిర్మాణాలు చేపడుతున్న గిరిజనేతరులు వెంటనే వాటిని నిరుపదల చేయాలని లేని పక్షంలో శాఖపరమైన కఠిన చర్యలు తప్పదని విఆర్ఓ కొండబాబు హెచ్చరించారు. గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మిస్తున్న గిరిజనేతరుల అక్రమ కట్టడాలను నిలుపు దల చేయాలని స్థానిక తహసిల్దార్ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు పలు మార్లు హెచ్చరికలతోపాటు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయినా సరే ఆ నోటీసులను దిక్కరించి ఎవరైతే నిర్మిస్తున్నారో అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. రాళ్ల గడ్డ దగ్గర ఈశ్వరరావు అనే గిరిజనేతరుడు , శతకం పట్టు వద్ద మరొక గిరిజ నేతరుడు గిరిజనుల బినామీ పేరిట అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తమకు ఫిర్యాదు రావడంతో ఎంతవరకు వాస్తవం అనే దాన్ని మీద విచారణ చేయగా వాస్తవమని రుజువైనట్లు తెలిందన్నారు. తక్షణమే వాటిని నిలుపుదల చేయకపోతే తదుపరి కఠిన చర్యల కోసం జిల్లా కలెక్టర్ కు, ఐటిడిఎ పిఓకు, సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష సహాయం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: స్థానిక నర్సింగరావుపేట ఎంవీఆర్ కార్యాలయంలో ముత్యాల సతీష్ బాబు చేతుల మీదుగా చోడవరం మండలం గజపతినగరం, ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణంకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎం.వి.ఆర్ తనయుడు, ముత్యాల సతీష్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో గజపతినగరం ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు సంజు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తీర్థయాత్రల బస్సులు:

ప్రముఖ వ్యాపారవేత్త సేవాపరుడు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామం గ్రామపంచాయతీకి చెందిన స్థానికులు, భక్తులతో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ దర్శనములకు బస్ లు బయలు దేరాయి.దీనిలో భాగంగా, ఈ యాత్రలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం పూట అల్పాహారం మధ్యాహ్నం భోజనం సదుపాయంతో పాటు రాత్రి వేళకి కూడా అల్పాహారం ను సమకూర్చినారు. దానికి తోడు ఎక్కడికక్కడ తాగు నీటి నదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.అదేవిధంగా ముత్యాల సతీష్ (సంజూబాబు) టీం సభ్యులు అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలు నందు విస్తృతంగా ఇంటింటికి వెళ్లి ఎం వి ఆర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు కోసం ప్రచారాలు మొదలుపెట్టారు. కార్యక్రమంలో అనకాపల్లి సంజు టీం సభ్యులు,సతీష్ వర్మ, గైపూరి ప్రసాద్, హేమంత్,స్థానికులు జిల్లాలోని ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, వినాయకుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని పెరుగు బజార్ వద్ద సోమరాజుపేటలోని వినాయకుని మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి,ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు.

"ఉపాధి అవకాశాలు - యువత ఎదుర్కొంటున్న సవాళ్లు"

విశాలాంధ్ర - చోడవరం: భగత్ సింగ్ 117 జయంతి సందర్భంగా చోడవరం అంబేద్కర్ భవనంలో పి.డి.ఎస్.ఒ., నవయువ సమాఖ్య ఆధ్వర్యంలో "ఉపాధి అవకాశాలు - యువత ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఎన్.వై.ఎస్. జిల్లా నాయకుడు యన్.భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా జనసాహితి జిల్లా నాయకుడు ఎ.రవిశంకర్ పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితంలో జరిగిన స్ఫూర్తి వంతమైన విషయాలను పరిచయం చేసారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను నేటి విద్యార్థి, యువత స్వీకరించి, అసమానతలు, పేదరికం, నిరుద్యోగం లేని సమాజం కోసం ఆలోచించాలన్నారు.

అలాగే నేడు సమాజంలో జరుగుతున్న దోపిడీ పైన అన్యాయాల పైన, సామాజిక సమస్యల పైన విద్యార్థి, యువత ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సూర్య ప్రకాష్, పిడిఎస్ఓ జిల్లా నాయకులు సియ్యాద్రి రుద్రి, నవ యువ సమాఖ్య నాయకుడు ఎస్.భాస్కరరావు, పి.డి.ఎస్.ఓ.,నాయకులు ఎ.మౌనిక, బి.రాజేశ్, కె.నాగేష్, పి.రమేష్, విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

ఐటీఐకి మంజూరైన బోరుబావి

విశాలాంధ్ర - చింతపల్లి :- ఐటిఐ విద్యార్థుల త్రాగునీటి సమస్య పరిష్కారానికై బోరు మంజూరు చేయడం జరిగిందని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి ప్రత్యేక నిధులనుండి చింతపల్లి పంచాయితీ పెంటపాడులో గల ఐటిఐ వద్ద నందు ఎంపీ నిధులతో మంజూరైన బోరును స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏ ఈ గడుతూరి స్వర్ణలత, వైకాపా నాయకుడు బెన్ని బాబు, ఐటిఐ ప్రిన్సిపాల్ రాజారావులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పిటిసి సభ్యుడు బాలయ్య మాట్లాడుతూ నీటి సౌకర్యం లేక ఐటిఐ విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఐటిఐ ప్రిన్సిపాల్ తన దృష్టికి తీసుకురాగా ఆ సమస్యను పార్లమెంట్ సభ్యురాలు మాధవి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని, స్పందించిన ఆమె తన నిధుల నుండి బోరు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడమే గాక, సమస్య పరిష్కారం కోసం బోరు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అదే క్రమంలో మండలం లో వివిధ పంచాయితీలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి గ్రామాల్లో బోర్లు నిర్మాణం చేయాలని కోరగా స్పందించిన పార్లమెంటు సభ్యురాలు మాధవి చౌడుపల్లి పంచాయితీ చవటపాడు, కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప, కొమ్మంగి పంచాయితీ రవ్ రింతాడ లతోపాటు మండలంలో సుమారు పది బోర్లు పైనే మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పే కె.రాంబాబు, కృష్ణ, కళాశాల అధ్యాపకులు కోడా ఆనంద్, బౌడు పార్వతి, సిబ్బంది లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండల పరిధిలో గల పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనం కార్యక్రమంలో నిర్వాహకులు జాగ్రత్తగా తీసుకోవాలని అనంతగిరి ఎస్సై కే రాము తెలిపారు. గురువారం మండల పరిధిలో గల మండపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం ను పరిశీలించి మాట్లాడారు. ఊరేగింపు నిమజ్జనం కార్యక్రమాలలో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నామవరంలో టీడీపీ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా మండలంలోని నామవరం గ్రామంలో టిడిపి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్ , వల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, గుల్లా నాగరాజు, లెక్కల గోవింద్, కురందాసు శివ, వేములపూడి అప్పారావు, సూరా సుబ్రమణ్యం, రాజాన ఆది, చిరుకూరి పేర్రాజు, గొర్ల లక్ష్మీనారాయణ, దువ్వి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మరాజుపేటలో బాబుతో మేము

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో లక్ష్మీవారం బాబు తోనే మేము అంటూ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు నిర్వహించారు. గడపగడపకు టిడిపి కార్యకర్తలు, నాయకులు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.అధికార పార్టీ కేవలం కక్ష సాధింపుతోనే చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను పెట్టి పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ వెంకటరమణ, ఆడారిమంజు, సూరిశెట్టి రాము, శ్రావణ్, రాజశేఖర్, నవీన్, జగ్గు, రేణుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిపూర్ణం

విశాలాంధ్ర- గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో ఈ.ఓ శ్రీనివాసమూర్తి , ప్రధాన అర్చకులు, స్తానాచార్యులు, అర్చక బృందం, వేద పండితుల సమక్షంలో ఘనంగా పవిత్రోత్సాలు ముగిసాయి. సింహాచలం పుణ్యక్షేత్రం స్వయంభూవుగా వెలిసిన అప్పన్న స్వామి ఆలయంలో ఐదు రోజులపాటు పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. పూర్ణాహుతితో పరిపూర్ణమ య్యాయి. ముందుగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అభిషేకం, అలంకార తిరుమంజనం, ప్రాయశ్చిత హెూ మం, మహాశాంతి హెూమం, పరమాత్మికోపనిషత్తు, శేషహెూమం నిర్వహించారు.

కలెక్టర్ దృష్టికి పారిశుధ్య సమస్య

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండల కేంద్రం మాకవరపాలెంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్య సమస్యపై గ్రామానికి చెందిన నాయకుడు లచ్చారావు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని కాలనీల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని వివరించారు. ఈ సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని చెప్పారు. ఈ కారణంగా దోమలు బెడద అధికంగా ఉందని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు

విశాలాంధ్ర - వి. మాడుగుల: చంద్రబాబు అక్రమ అరెస్టుపై మాడుగుల నియోజవర్గం కేంద్రంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి.కుమార్ ఆధ్వర్యంలో గురువారం 16వ రోజు నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ దీక్షలో ఇంచార్జ్ కుమార్, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు మాట్లాడుతూ 40 సంవత్సరాలు రాజకీయ చరిత్ర కలిగిన నిప్పులాంటి మనిషిని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వింటిపాలెంలో అన్నసమారాధన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని వింటిపాలెం గ్రామంలో వరసిద్ధివినాయక ఉత్సవాలలో భాగంగా గురువారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో తునివలస, వింటీటిపాలెం గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

నేడు "దుంబ్రిగుడ"లో స్పందన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 29న శుక్రవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని (ఎండిఓ) ఎం ఉషారాణి తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మండల ప్రజలు ప్రజాప్రతినిధులు హాజరై స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి ఉన్నతాధికారులు హాజరై ప్రజా సమస్యలపై తెలుసుకునేందుకు అందుబాటులో ఉంటారని ఎండిఓ పేర్కొన్నారు.

డైట్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా మంజూరు

డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) కళాశాల 2023-24 విద్యా సంవత్సరం నుండి 10 సంవత్సరాల పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి స్వయం ప్రతిపత్తి హోదాను పొందిందని డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ వెల్లడించారు. కళాశాలలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రత్నాకర్ మాట్లాడుతూ. డైట్ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను సాధించడం ఏంతో గర్వకారణమని కళాశాల అనుసరిస్తున్న ఉన్నత విద్యా ప్రమాణాలకు ఇది నిదర్శనమని వివరించారు. డైట్ కళాశాల ఈ గుర్తింపును సాధించడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు , ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పరిచేందుకు దోహదం చేస్తుందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని యువ సాంకేతిక నిపుణులను రూపొందించడానికి అవసరమైన ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటర్న్షిప్ ను రూపొందించడంలో సహాయ పడుతుందన్నారు. ఈ హోదా వల్ల భవిష్యత్తులో ఇండస్ట్రీ లో నూతన సవాళ్ళను అధిగమించడానికి ఆధునిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించడం కోసం సిలబస్ లో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ పలు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసుకొనే వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు. డైట్ కళాశాల ఇప్పటికే విద్య రంగంలో అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించడం జరిగిందని అందులో భాగంగా నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్ ఎ సి సి) నందు "ఏ" గ్రేడ్ ను సాధించిందన్నారు. జాతీయ స్థాయిలో ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ఇన్నోవేషన్ ర్యాంకింగ్ కు 5543 విశ్వ విద్యాలయాలు మరియు కళాశాలలు పోటీ పడగా అందులో డైట్ కళాశాల ప్రతిష్టాత్మకమైన 151-300 బ్యాండ్ ర్యాంకింగ్ లో స్థానం సంపాదించుకొని సత్తా చాటింది. ఈ ర్యాంకింగ్ ఆంధ్రప్రదేశ్ నుండి కేవలం 23 కళాశాలలు మాత్రమే సాధించాయన్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా పరిషత్ (ఏఐసిటిఈ) అనుబంధ సంస్థ అయినటువంటి ఎడ్యు స్కిల్స్ ద్వారా డైట్ కళాశాల అధిక సంఖ్య లో విద్యార్థులకు ఇంటర్న్షిప్స్ ను పూర్తి చేయించినందుకు గాను జాతీయ స్థాయిలో 31వ ర్యాంకును సాధించిందన్నారు. భారతదేశంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలలకు దాదాపు 450 ప్రమాణాలను పరిగణలోకి తీసుకుని టైమ్స్ అఫ్ ఇండియా చేపట్టిన జాతీయ స్థాయి సర్వేలో శ్రేష్ఠమైన విద్యా విధానాలను, నూతన ఒరవడులను అవలంభించి ఆల్ ఇండియా లో డైట్ కళాశాల 150 వ ర్యాంక్ కైవసం చేసుకుని, రాష్ట్ర కళాశాలల్లో అగ్రగామిగా నిలిచింది. అలాగే డైట్ కళాశాల లో ఈ.సి.ఈ, సి.ఎస్.ఈ విభాగాలలో జె ఎన్ టి యు రీసెర్చ్ సెంటర్ అనుమతి లభించిందన్నారు. దీనివలన విద్యార్థులు డైట్ కళాశాలలో పరిశోధనలు సాగించి డాక్టరేట్ పట్టా పొందడానికి మార్గం మరింత సుగమనం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ కు అనుబంధ సంస్థ అయినా ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కళాశాలల్లోని నూతన ఆవిష్కరణలు మరియు స్టార్టప్స్ లను పరిగణలోకి తీసుకుని అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే రేటింగ్ కోసం దేశంలోని ఉన్నత కళాశాలలు అందరు పోటీ పడగా అందులో డైట్ కళాశాల అత్యధికమైన 4 స్టార్ రేటింగ్ ను సొంతం చేసుకుంది. ఈ ఘనతను ఆంధ్రప్రదేశ్ నుండి కేవలం 6 కళాశాలలు మాత్రమే అందుకోగలిగాయి అని తెలిపారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు , డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జగత్ ప్రవక్త ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జయంతి వేడుకలను ఈద్ ఏ మిలాద్-ఉన్-నబిని ముస్లిం సోదరులు విశాఖలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం సీరత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో వివిధ మసీదులకు చెందిన ముస్లింలు నగరంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. స్ప్రింగ్ రోడ్ లోని రిజర్వులైన్ మసీదు వద్ద ప్రారంభమైన శాంతి ర్యాలీ డాల్ఫిన్ జంక్షన్, మహిళా కళాశాల జంక్షన్, సెవెన్ హిల్స్ జంక్షన్, జగదాంబ జంక్షన్ మీదుగా వన్ టౌన్ లోని హజ్రత్ ఇషాక్ మదిని ఔలియా రహితుల్లాలై వారి దర్గా వరకు సాగింది. ర్యాలీలో ఇస్లామిక్ జెండాలు చేతబట్టిన చిన్నారులు, తెల్లటి గుర్రాలు,ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు ప్రవక్త సూక్తులను పెద్ద పెట్టున బిగ్గరగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ లతీఫ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఫారూకి, కార్పొరేటర్లు బర్కత్ అలీ, మొహమ్మద్ సాదిక్, టిడిపి నేత మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ నేత హైదర్ అలీ సింకా, , మెహబూబ్ షరీఫ్, , ఆసిఫ్, తదితరులు మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు జగత్ ప్రవక్త మహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం వారు 1400 సంవత్సరాల క్రితమే పరిష్కారం చూపించారని ఆయన బోధనలు ప్రపంచ ప్రజలందరికీ ఆదర్శప్రాయ అన్నారు. ర్యాలీ అనంతరం ఇషాక్ మదిని ఔలియా రహమతుల్లా అలై వారి దర్గా ముస్లిం మత గురువుల వద్ద ఫాతిహా నిర్వహించారు ర్యాలీకు హాజరైన ముస్లింలకు తబ రుక్ పంపిణీ చేశారు ర్యాలీ సందర్భంగా నగర పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

కశింకోట: మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు (మిలాద్ఉన్నబీ) పర్వదినాన్ని గురువారం మండలంలోని కశింకోట నూరి మసీదు, అబ్దుల్ అజీషా ఖాదరి దర్గాలో,బయ్యవరం అన్సర్ మదిని ఔలియా దర్గాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మిలాద్ ఉన్నబీ పండుగను పురస్కరించుకుని కశింకోట, బయ్యవరం గ్రామంలో ముస్లిం కుటుంబ సభ్యులు ర్యాలీలు చేపట్టారు.నారే తక్బీర్.. అల్లా హెూ అక్బర్.. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ మత పరమైన జెండాలను చేతబూని భారీ ర్యాలీగా ముందుకు కదిలారు. మిలాద్ఉన్నబీ ప్రధాన ర్యాలీని ముస్లిం మత పెద్దలు అనకాపల్లి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్. కె. బాబర్,అబ్దుల్ కలాం ఆజాద్, మౌలానా నసీం ,ముక్బూల్ , మౌలానా జాఫర్,ఎస్ కే బుఖారి, సయ్యద్ సలీం , సయ్యద్ తాజుద్దీన్ , అబ్దుల్ మజీద్ , నూర్ న బి , సయ్యద్ రహమతుల్లా , ఎస్ఎంఎస్ ఆలీ , ఎంఏ రబ్బాని తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ యువకులు మహమ్మద్ ప్రవక్త చెప్పిన మార్గంలో ప్రయాణిస్తే తిరుగులేని విజయాన్ని సాధిస్తారన్నారు. ప్రతి యువకుడు మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను తెలుసుకోవాలన్నారు. ప్రజలకు మిఠాయిలు తదితర ఆహార పదార్థాలను పంచిపెట్టారు.

ప్రత్యేకమైన ధరలతో సాంసంగ్ గెలాక్సీ ఎంఎఫ్‌ల శ్రేణి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తమ విస్తృతంగా ప్రసిద్ధి చెందిన గెలాక్సీ ఎం, గెలాక్సీ ఎఫ్ సీరీస్ నుండి ఎంపిక చేసిన స్మార్ట్ ఫోన్స్ పై సాంసంగ్ ఈ రోజు ఉత్తేజభరితమైన ప్రత్యేకమైన ధరలు ప్రకటించింది. కస్టమర్స్ ఇప్పుడు గెలాక్సీ ఎం ఓ 4మరియు గెలాక్సీ ఎఫ్ ఓ 04ను రూ. 6499 ఆరంభపు ధరకు కొనుగోలు చేయవచ్చు. గెలాక్సీ ఎం ఓ 4, గెలాక్సీ ఎఫ్ ఓ 04ను సాటిలేని స్టైల్ లో లభిస్తున్నాయి. జెన్ జెడ్ వినియోగదారుల అవసరాలను తీర్చడానికి సాటిలేని అనుభవం మరియు నిరంతరంగా సామర్థ్యాన్ని అందిస్తున్నాయి. వివిధ పనులు చేసి మరియు అందరి కంటే తమను ప్రథమ స్థానంలో ఉంచే సమర్థవంతమైన డివైజ్ ను కోరుకునే వినియోగదారుల కోసం గెలాక్సీ ఎం ఓ 4 రూపొందించబడింది. గెలాక్సీ ఎఫ్ ఓ 4స్టైలిష్ గ్లాసీ డిజైన్ లో లభిస్తోంది శక్తివంతమైన స్మార్ట్ ఫోన్ అనుభవం అందిస్తోంది.

విజయవంతంగా కెఎల్ యూనివర్సిటీ శాటిలైట్ ప్రయోగం

విశాలాంధ్ర- విశాఖ సిటీ: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి రూపొందించిన కెఎల్ శాట్-1 విజయవంతం అయింది. దీంతో ఆ యూనివర్సిటీలో విజయోత్సవాలు జరిగాయి. విశ్వవిద్యాలయ చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ శాటిలైట్ ను నింగిలోకి వదిలారు. అనంతరం మాట్లాడుతూ తమ విద్యార్థులు రూపొందించిన శాటిలైట్ ను తాను లాంచ్ చేయడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. గన్నవరం,చెన్నై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతితో ఈ ప్రయోగం చేసినట్లు పేర్కొన్నారు. సర్వత్రా ఉత్కంఠ నడుమ కొనసాగిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతం కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పరిశోధకులు ముందుగా చెప్పినట్లుగానే సుమారు గాలిలో గంటన్నర పాటు ప్రయాణించిన కెఎల్ శాట్ 1 భూమి గురుత్వాకర్షణ దాటుకుని సుమారు 35 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. ఈ రోజు ఉదయం 10:30 గంటలకు శాటిలైట్ పంపిన సిగ్నల్స్ ప్రకారం సత్తెనపల్లి సమీపంలో ట్రాక్ అవుతున్నట్లు రూపకర్త డాక్టర్ కె.శరత్ కుమార్ వెల్లడించారు.

టిడిపిపై ప్రభుత్వం కక్షపూరిత ధోరణి

విశాలాంధ్ర - యస్. రాయవరం : తెలుగుదేశం పార్టీపై వైసీపీ ప్రభుత్వం కావాలని కక్ష పూరిత దారుణ అవలంబిస్తుందని అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు. గురువారం మండల లో పెదగుమ్ములూరు గ్రామంలో మాజీ ఎంపీపీ వై. వినోద్ రాజు ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని అదేవిధంగా యువ

నాయకుడు నారా లోకేష్ పై కూడా కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని ప్రభుత్వం కుట్ర పడుతుందని విమర్శించారు. 2024 లోని టిడిపి గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా టిడిపి నాయకత్వం కడిగిన ముత్యం లాగా బయటకు వస్తుందని జోష్యం చెప్పారు. నారా లోకేష్ యువ గళం పాదయాత్ర తిరిగి పున ప్రారంభించడం జరుగుతుందని దీన్ని విజయవంతం చేయాలని టిడిపి కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వై వినోద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ముచింగిపుట్టు: శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో రాష్ట్ర మెడికల్ కౌన్సిలర్ వైద్య అధికారి తమార్బ నర్సింగారావు సొంత ఆసుపత్రి లో సంతానం లేని వారి కొరకు అనుభవజ్ఞులైన మల్టీ స్పెషలిస్ట్ వైద్య అధికారులతో ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నారని అవకాశాన్ని అల్లూరు జిల్లా ప్రజలతోపాటు ముంచింగిపుట్టు పుట్టు మండల ప్రజలు సద్వినిగం చేసుకోవాలని వైస్ ఎం పి పి సిర్గం భాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెళ్లి చేసుకుని సంతానం లేని దంపతులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సంతానం కలిగే విధంగా మల్టీ స్పెషలిస్టు వైద్యాధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించి పిల్లలు కలగని వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, కావున సంతానం లేమి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరానికి హాజరై ఇలాంటి మంచి అవకాశాన్ని పిల్లలు లేని భార్య భర్తలు చేసుకోవాలన్నారు. పాడేరు స్టేట్ బ్యాంక్ ఇండియా అనుకొని ఉన్న ఆస్పత్రిలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం వరకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవ పాల్గొన్నారు.

లడ్డూను విరాళంగా అందించిన బాలాజీ స్వీట్స్ బేకరీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం 24 కాలనీలో శ్రీ సిద్దేశ్వర సేవా సంఘం యూత్ శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కారణంగా ఆనందపురం శ్రీ బాలాజీ స్వీట్ అండ్ బేకరీ స్వామి వారి ప్రసాదం నిమిత్తం 21 కేజీల లడ్డుని విరాళంగా అందించారు. ఆధ్యాత్మిక దైవచింతనలో భాగంగా తరచూ ఏ కార్యక్రమమైనా ఏ పండగ అయినా తమకు తోచిన విధంగా పలువురికి సాయం చేయడంలో మా బాలాజీ బేకరీ ఎప్పుడు ముందుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 24 కాలనీ యూత్ సిద్దేశ్వర సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: జి.మాడుగుల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో వంట పనులు కూరగాయలు కటింగ్ చేయించుకుంటున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పాంగి జీవన్ కృష్ణ

ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో జి మాడుగుల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా పాఠాలు చెప్పకుండా పనులు చేయించడం తగదన్నారు. గిరిజన ప్రాంతంలో గురుకులాలు పాఠశాల కాలేజీలు సంబంధించి పూర్తిస్థాయి వార్డెన్ లేక మూడు నెలలకు ఒకసారి ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయిని వార్డెన్‌గా నియమించి అన్ని పనులు ప్రిన్సిపాల్స్ మాత్రమే చూసుకుంటున్నారు. ఏమైనా సమస్య వస్తే గిరిజన అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల మీద చర్య తీసుకుంటారు కానీ పూర్తిగా ప్రిన్సిపాల్ బాధ్యతలని చూసుకుంటారన్నారు. పేరుకు మాత్రమే గిరిజన ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు మొత్తం ప్రిన్సిపల్సే బాధ్యత చూసుకుంటారన్నారు. కావున జిమాడుగుల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్ కుటుంబంపై విమర్శలతో పైశాచికానందం

విశాలాంధ్ర - పెందుర్తి: ఎన్టీఆర్ కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తూ వైఎస్సార్ పార్టీ నాయకులు పశాచికానందం పొందుతున్నారని మాజీమంత్రి, టీడిపి సీనియర్ నాయకుడు బండారు సత్యన్నారాయణ మూర్తి ఆక్షేపించారు. చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ అనకాపల్లి జిల్లా,

సబ్బవరం మండలకేంద్రంలో బుడగజంగాలు, గంగిరెద్ల ఆటగాళ్లు తదితర బలహీన వర్గ సామాజికవర్గీయులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వారికి టిడిపి, జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ అసెంబ్లీలో ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి, మనవరాలు బ్రాహ్మణి తదితరులపై మంత్రి రోజా అసభ్యపదజాలంతో దూషించడం దారుణమని మండిపడ్డారు. జనసేన నాయకుడు కనకరాజు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గమని మండిపడ్డారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు టిడిపి, జనసేన పోరాడుతాయని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, సర్పంచ్ డి ప్రసాదరావు, గండి రవికుమార్, సీనియర్ నాయకులు బరిణికాన బాబురావు, గండి ముత్యాల నాయుడు, వేగి పరమేశ్వరరావు జనసేన నాయకులు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

గోండ్వాన గణతంత్ర పార్టీ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ లో గోండ్వానా గణతంత్ర పార్టీ నూతన కమిటీ ఎన్నిక చేయడమైనది. చింతూరు మండలం పోతనపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో భాగంగా కారం రవిని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడమైనది. ఉపాధ్యక్షునిగా మడకం కన్నారావు, సెక్రెటరీ కుంజా శ్రీను, ఉప కార్యదర్శి గడిగి ముతేష్, జాయింట్ సెక్రెటరీగా సోడె ముత్తయ్య, కోశాధికారిగా పీసం

దూలయ్య, సాంస్కృతిక విభాగానికి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు మడివి రాము, మడివి అర్జున, కుంజా అనిల్ వీరందరినీ గోండ్వాన గణతంత్ర పార్టీ జాతీయ అధ్యక్షులు సీడం అర్జున్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కారం రవి మాట్లాడుతూ గోండ్వానా గణతంత్ర పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని 1/70చట్టాన్ని జీవో నెంబర్ 3 చట్ట బద్ధత కల్పించడం కోసం పీసా చట్టాన్ని అమలు కొరకై ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయ కట్టుబాట్లు ఆదివాసులు పాటించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కమిటీ సభ్యులు ఈసం సంజీవరావు, కనిబోయిన వెంకట నరసయ్య, దౌలత్రావు పాల్గొన్నారు.

స్విచ్‌యార్డులో 33 కెవి లైన్ బెలోబస్సు పిటిల మరమ్మతులకు అనుమతులు

విశాలాంధ్ర - సీలేరు: జికేవీధి మండలం సీలేరు జలవిద్యుత్ కేంద్రం వద్ద గల స్విచ్ యార్డులో 33 కెవి లైన్ బెలోబస్సు పిటిలను మరమ్మత్తులు చేయుటకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అనుమతులు తీసుకున్నామని ఏపి జెన్కో ఏడిఈ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హాట్‌లైన్ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో 33 కెవి బెలోబస్ పిటిల్లో సాంకేతిక లోపాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. ఇవి విద్యుత్ సరఫరా ట్రిప్ అయినప్పుడు రక్షణ(ప్రొటక్షన్) కొరకు ఉపయోగపడతాయన్నారు. శుక్రవారం వాతావరణం అనుకూలంగా ఉంటే ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సీలేరుకు విద్యుత్ సరఫరా నిలిపి పిటి మరమ్మత్తు పనులను నిర్వహిస్తామని ఈ విషయాన్ని ప్రజలు, జెన్కో ఉద్యోగులు, ఇతర శాఖల వారు గమనించాలని కోరారు.

రహదారి సమస్య పరిష్కరించండి

భీమన్న వీధి గ్రామస్తుల వేడుకోలు

విశాలాంధ్ర - చింతపల్లి:- మండలంలోని పెదబరడ పంచాయతీ భీమన్న వీధి గ్రామంలో ఎప్పుడు వర్షం కురిసినా రహదారి బురద మయంగా తయారవు తుంది. దీంతో గ్రామంలో బడికి వెళ్లే పిల్లలు సహా, బయటకు వెళ్ళే పెద్దలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం ఈ రహదారికి నిధులు మంజూరు చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను

రద్దు పరచడంతో రహదారి సమస్య సమస్యగానే నిలిచిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామానికి రహదారి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అక్టోబర్ 5న ఛలో స్టీల్ ప్లాంట్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: విశాఖ ఉక్కు రక్షణ కై అక్టోబర్ 5వ తేదీన నిర్వహించనున్న విశాఖ స్టీల్ ప్లాంట్ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి. అప్పల నర్స పిలునిచ్చారు. పాడేరు సి.పి.ఎం జిల్లా కార్యాలయం లో బహిరంగ సభ పోస్టర్ ను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనాంగి చిన్నయ్య పడల్, పాడేరు మండల కార్యదర్శి.ఎల్. సుందర్ రావు, జిల్లా కమిటీ సభ్యుల కె. ప్రభు దాస్, మండల నాయకులు సతీష్ తో కలిసి గురువారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినా దం అశేష త్యాగాలతో సాధించుమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షమందికి ఉపాధి కల్పిస్తోందని, వేల ఉద్యోగాలకు అవకాశం వుందని, విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర

పోషిస్తోందన్నారు. స్టీల్ ప్లాంటు రక్షణ ఉద్యమం ప్రారంభించిన నాటి నుండి సిపిఎం పార్టీ తనవంతు కీలకపాత్ర పోషిస్తోందని, దీనిని ప్రజా ఉద్యమంగా మలిచే కృషివేస్తోందన్నారు. అక్టోబరు 5న విశాఖలోని స్టీల్ ప్లాంట్ ఆర్చ్, కూర్మన్నపాలెం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు భారీ బహిరంగసభ జరుగుతుందని, విశాఖ, ఉత్తరాంధ్ర ప్రజలు ఈసభలో వేలాదిగా పాల్గొని స్టీల్ ప్లాంట్ రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

మాడుగుల పంచాయతీ ఉపసర్పంచ్‌గా జవ్వాది వరహాలరావు

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల పంచాయతీ ఉపసర్పంచ్‌గా 16వ వార్డుకు చెందిన జవ్వాది వరహాలరావు ఇకపై కొనసాగుతారని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల అనంతరం

రెండున్నర ఏళ్ల పాటు శ్రీనాథు శ్రీనివాసరావు ఉప సర్పంచ్‌గా ఉంటారని, మిగిలిన రెండున్నర ఏళ్లపాటు 16వ వార్డు నెంబర్ జవ్వాది వరహాలు ఉప సర్పంచ్‌గా ఉంటారని అందరి సమక్షంలో అప్పుడు బూడి హామీ ఇచ్చారు. అయితే రెండున్నర ఏళ్ల కాలం ముగియడంతో మిగిలిన రెండున్నర ఏళ్ల కాలం పాటు జవ్వాది వరహాలరావు ఉప సర్పంచ్‌గా కొనసాగుతారని, ఇప్పటివరకు శ్రీనివాస్ కు అందించిన సహాయ సహకారాలు మాదిరిగా వరహాలకు కూడా అందించాలని నాయకులను, ప్రజలను కోరారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గొప్ప నాయకుడు అనిపించుకున్నారని పలువురు నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరహాల రావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ పార్టీ పటిష్టత కూడా అందరి నాయకులను కలుపుకొని వెళతానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఉపసర్పంచ్ బాధ్యతలు త్వరలో అప్పగించేందుకు ముత్యాల నాయుడు తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఐడియాస్ కనెక్టడ్‌ను ఆవిష్కరించిన పాలీక్యాబ్ ఇండియా

విశాలాంధ్ర -విశాఖ సిటీ: పాలిక్యాబ్ ఇండియా ఐడియాస్ కనెక్టెడ్ ను ఆవిష్కరించింది. కేబుల్స్ మరియు వైర్ల తయారీలో దాని శ్రేష్ఠతకు ప్రసిద్ధి చెందినప్పటికీ, పాలిక్యాబ్ ఆధునిక గృహాల కోసం సమగ్రమైన విద్యుత్ పరిష్కారాలను అందించడానికి దాని పరిధులను సైతం విస్తరించింది. కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించిన సందర్భంగా, పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఇందర్ జైసింఘాని మాట్లాడుతూ "ఒక ఎలక్ట్రికల్ స్టోర్‌గా ప్రారంభమైనప్పటి నుండి కేబుల్స్ మరియు వైర్ తయారీలో అగ్రగామిగా నిలవటం వరకూ పాలీక్యాబ్ యొక్క అద్భుతమైన ప్రయాణాన్ని మేము ప్రతిబింబిస్తున్నామన్నారు.

మంత్రి రాజశేఖర్‌కు పరామర్శ

విశాలాంధ్ర - పెందుర్తి: రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఐఎన్టీయుసి జాతీయ నేత మంత్రి రాజశేఖర్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వరావు గురువారం పరామర్శించారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శి

గోవింద్ పట్నాయక్ తదితరులతో కలిసి నగరంలోని రాజశేఖర్ ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. కార్మికుల బాగోగుల కోసం నిరంతరం తపన పడే రాజశేఖర్, రోడ్డు ప్రమాదంలో గాయపడటం బాదాకరమని నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేసారు.

నియంత పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైంది

విశాలాంధ్ర - చింతపల్లి : - రాష్ట్రంలో నియంత పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం ల ఆధ్వర్యంలో మండలంలోని చౌడుపల్లి పంచాయతీ లో తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి అని నినదిస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు రావాలంటే తెదేపా అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు నాయుడు కు మద్దతుగా గడచిన 18 రోజులుగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం నాగభూషణం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి, అక్రమ పాలన సాగుతుందని, నిరంతరం ప్రజల కోసం పాటుపడి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన తెదేపా అధినేతను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. 2024 ఎన్నికలలో వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెదేపా విజయానికి పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, సీనియర్ నాయకులు రామకృష్ణ మంగు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.